మది నిండా మువ్వన్నెల జెండా

వాడవాడలా ఘనంగా గణతంత్ర వేడుకలు

సీతంపేట/సీతమ్మధార: భారతదేశ 75వ గణతంత్ర దిన వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా జరిగాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కార్మిక సంఘ కార్యాలయాలు, కాలనీల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

జీవీఎంసీ 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సువిశాల భారతావనిలో భారతీయులందరూ స్వేచ్ఛగా, ధైర్యంగా జీవించేందుకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించిందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ విలువలను నూటికి నూరు శాతం పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వీకేపీ సీపీఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్‌రాజు, సారిపల్లి గోవింద్, కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, పార్టీ మండలి అధ్యక్షులు జీ.వి.రమణి, వార్డు అధ్యక్షులు పైడి రమణ, కె.పి.రత్నాకర్, పి.సునీత, దుప్పలపూడి శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, ఎం.లక్ష్మి, అంబటి శైలేష్, కిరణ్‌రాజు, జేసీఎస్ మండల కన్వీనర్లు అమర్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, అప్పారావు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- ముస్లిం తాటిచెట్లపాలెంలోని జీవీఎంసీ ఉర్దూ స్కూల్లో జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్, వార్డు కార్పొరేటర్ బానాల శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శాంతికుమారి, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు హబీబ్, గోపి, పోలిరాజు, తిరుపతి, ప్రసాద్, వెంకట్, మహదాస్యం గోపి,హీరా, పి.గోపి, ముస్తఫా, బషీర్ పాల్గొన్నారు.


ఫిష్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ భాస్కరరావు, సిబ్బంది

- 25వవార్డు మధురానగర్‌లోని జీవీఎంసీ హైస్కూల్, రాజేంద్రనగర్ ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ జెండా ఎగరవేశారు. ప్రధానోపాధ్యాయిని శాంతికుమారి, దేముడుబాబు, సరోజిని పాల్గొన్నారు.
- స్థానిక లంకపల్లి బుల్లయ్య కళాశాలలో సెక్రటరీ కరస్పాండెంట్ జి.మధుకుమార్ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల నృత్యరూపకాలు, దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.
- ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్లో కరస్పాండెంట్ ఫాదర్ కె.వి.జోసెఫ్ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో సుధాకర్, ఎల్.కృష్ణ, పాపా మేరీ, బి.సంధ్య తదితరులు పాల్గొన్నారు.
- సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.ఆనంద్‌కుమార్ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో డీటీ, ఆర్‌ఐ, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, ఉద్యోగులు పాల్గొన్నారు.
- బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని బీజేపీ ఉత్తర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రైల్వే ఆస్పత్రిలో పండ్లు, హెల్త్ డ్రింక్స్ పంపిణీ

తాటిచెట్లపాలెం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాల్తేర్ డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే వుమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్(ఈకార్వో) సభ్యులు రైల్వే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 100 మంది రోగులకు పండ్లు, హెల్త్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈకార్వో ప్రెసిడెంట్ ముంజుశ్రీ ప్రసాద్, సెక్రటరీ మధుస్మిత సాహూ, సభ్యులు పాల్గొన్నారు.

మద్రిపాలెం: జీవీఎంసీ 51వ వార్డులో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ తొలుత వార్డు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామస్‌కాలనీలోని చైతన్య సమైక్య సేవాసంఘం, అంబేడ్కర్ కాలనీలోని ఆది ఆంధ్ర సేవా సంఘం, జై భీం సేవా సంఘం ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఎగరవేశారు. పార్టీ నాయకులు, ఆయా ప్రాంతాల సేవా సంఘాల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఎగరవేసి, మాట్లాడుతున్న కేకే రాజు

ఫిష్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో..

కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీఐ భాస్కరరావు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించి, జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో..

తాటిచెట్లపాలెం: పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ఎదురుగా ఉన్న కేంద్రీయ విద్యాలయం వాల్తేర్‌లో ప్రిన్సిపాల్ కమల్‌జీత్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ప్రాథమిక పాఠశాల చిన్నారులు పలువురు స్వాతంత్య్ర సమరయోధులు, దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మీనా, హెచ్‌ఎం శైలజ, విజయలక్ష్మి, ఇందిరానాయర్, కుందన్‌లాల్, రియాజ్, నాగమణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కంచరపాలెం: జీవీఎంసీ 46వ వార్డు శాంతినగర్‌లో నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వెంకటరావు, పి.వి.రమణ, సత్యనారాయణ, అప్పలనాయుడు, మరిడయ్య, ఈశ్వరరావు, ఆసిఫ్, మురళీ, హేమంత్ పాల్గొన్నారు.

- జీవీఎంసీ 48వ వార్డు కంచరపాలెం బాపూజీ నగర్‌లో కార్పొరేటర్ గంకల కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. వృద్ధులకు పండ్లు, చిన్నారులకు నోటు పుస్తకాలు అందజేశారు. స్థానిక నాయకులు గంకల అప్పారావు, మహేష్, శకుంతల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
- కంచరపాలెం ఇందిరానగర్ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కర్రి రమారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఐటీఐ జంక్షన్ పాత పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జోన్–1 ఆర్‌డీడీ రమణ ముఖ్యఅతిథిగా జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వై.ఉమాశంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్: పట్టాభిరెడ్డితోటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం, 49వ వార్డు ఏఎస్సార్ నగర్‌లోని కె.కాలనీ ఉన్నత పాఠశాల, సత్యానగర్–1 రామాంజనేయ యువజన సేవా సంఘం, 280 సచివాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మండల అధ్యక్షుడు అల్లు శంకరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భట్రాజ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.రవికుమార్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఐ.రవికుమార్, మండల జేఏసీ కార్యదర్శి ఎ.శ్రీను, జనరల్ సెక్రటరీ ఆర్.చంద్రమౌళి, బి.సరస్వతి, వి.కమలకుమారి, బి.శకుంతల పాల్గొన్నారు. మాధవధార జీవీఎంసీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

మురళీనగర్: వాకర్స్ పార్కులో క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు రాళ్లపల్లి సత్యనాథం, ఎన్.బుచ్చయ్య, కేజీ కృష్ణారావు, సీహెచ్.కృష్ణమూర్తి, సత్తి సునీల్‌రెడ్డి, 101 ఎలక్ట్ గవర్నర్ కె.ద్వారకానాథ్, జాలీ వాకర్ ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు.


శాంతినగర్‌లో జెండా వందనం చేస్తున్న నేషనల్ పోర్టు ట్రస్ట్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు గొర్లె చందు


48వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కవిత

మురళీనగర్: వైశాఖి స్పోర్ట్సు పార్కులో వైశాఖి స్పోర్ట్సు పార్కు, వనితా వాకర్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్కు అధ్యక్షుడు ననపల వరప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహానికి, గౌతమ బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్కు కార్యదర్శి నాగరాజు, వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పొందూరి ప్రభావతి, పూర్వ అధ్యక్షులు వి.జయ ప్రభాశర్మ, ఉమాదేవి, జె.పృథ్వీరాజ్, జయ, ఎ.లీలావతి, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పి.చంద్రమౌళి పాల్గొన్నారు.

- మురళీ మాధవ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సత్తి లలితారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ క్లబ్ కార్యదర్శి సీహెచ్ లక్ష్మి, కోశాధికారి పి.కమల, పూర్వ అధ్యక్షురాలు కె.మాధవి పాల్గొన్నారు.


రైల్వే ఆస్పత్రిలో రోగులకు పండ్లు అందిస్తున్న ఈకార్వో ప్రతినిధులు, సభ్యులు


మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్


వాకర్స్ పార్కులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పల్లా చంద్రమౌళి


ఉర్దూ స్కూల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు


49వ వార్డులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు లలితారెడ్డి


కేవీ వాల్తేర్‌లో విద్యార్థుల ప్రదర్శన


ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్లో సెల్యూట్ చేస్తున్న విద్యార్థులు


51వ వార్డులో జెండా ఎగరవేస్తున్న రెయ్యి వెంకటరమణ

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాటిచెట్లపాలెం: అక్కయ్యపాలెం సెక్షన్ పరిధిలో హైటెన్షన్ లైన్ల నిర్వహణలో భాగంగా చేపడుతున్న చెట్ల కొమ్మల తొలగింపు, తదితర పనుల నిమిత్తం శనివారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఈపీడీసీఎల్ జోన్–1 ఈఈ బి.సింహాచలంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బాలయ్య శాస్త్రి లేఅవుట్, నరసింహనగర్, పద్మశ్రీ హాస్పటల్ ప్రాంతం, ఎన్‌జీవోస్ కాలనీ, జీవీఎంసీ హైస్కూల్, చిన్నూరు ప్రాంతాలలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టో విడుదల


మేనిఫెస్టోను విడుదల చేస్తున్న భారత్ సమాజ్ డెవలప్‌మెంట్ పార్టీ నాయకులు

సీతంపేట: రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తామని భారత్ సమాజ్ డెవలప్‌మెంట్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం తెలిపారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలి విడతగా ఉత్తరాంధ్రకు సంబంధించి 30 ఎమ్మెల్యే, 5 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించామన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చెంగల చిన్నారావు, సీనియర్ నాయకులు బేతాళ రాజారావు, రమణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం రేపు

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్ పార్కులో ఎన్‌ఆర్‌ఐ ఆస్పత్రి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా చంద్రమౌళి, సెల్వరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటల నుంచి నిర్వహించనున్న ఈ శిబిరంలో ఎముకల వ్యాధుల నిపుణుడు డాక్టర్ ఎం.రామరాజు, సాధారణ వ్యాధుల నిపుణురాలు డాక్టర రేవతి వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. మురళీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైభవంగా పరదేశమ్మ పరస


పరదేశమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కేకే రాజు

తాటిచెట్లపాలెం: రైల్వే న్యూకాలనీలోని సాక్షి గణపతి యూత్ ఆధ్వర్యంలో పరదేశమ్మ అమ్మవారి పరస శుక్రవారం వైభవంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకేరాజు పరసలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కేకే రాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో 55వ వార్డు కార్పొరేటర్ కేవీఎస్ శశికళ, పార్టీ నాయకులు ఆళ్ల శివగణేష్, కేపీ రత్నాకర్, బొడ్డేటి గంగా మహేష్, గాలి ప్రసాద్, ఆళ్ల గోపి, ఎం.సునీల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కూటికుప్పలకు గవర్నర్ నజీర్ అభినందనలు


కూటికుప్పలను అభినందిస్తున్న గవర్నర్

కంచరపాలెం: విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏట్ హోమ్ ఫంక్షన్‌లో ప్రముఖులను సత్కరించే వేదికపై శుక్రవారం పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావును రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించారు. ప్రముఖులను గుర్తించి అభినందించడం ఎంతో ఆనందంగా ఉందని కూటికుప్పల పేర్కొన్నారు.

ముగిసిన డీఆర్ఎం కప్ టెన్నిస్

సత్తా చాటిన శౌర్య, సంపత్

విశాఖ స్పోర్ట్స్: డీఆర్ఎం కప్ టెన్నిస్ పోటీల్లో అనంత్, కార్తీక్, శౌర్య, సంపత్ సత్తా చాటారు. రైల్వే స్టేడియం టెన్నిస్ కోర్ట్సులో వెటరన్స్ కోసం 35+,45+ డబుల్స్ పోటీలతో పాటు మెన్, అండర్ 16 విభాగాల్లోను పోటీలు నిర్వహించారు. బాలుర అండర్–16 లో శౌర్య విజేతగా నిలవగా తోపిక రన్నరప్‌గా నిలిచాడు. మెన్ ఓపెన్ సింగిల్స్‌లో సంపత్ విజేతగా సంతోష్ రన్నరప్‌గా నిలిచారు. మెన్ ఓపెన్ డబుల్స్‌లో శ్రీనివాస్–ఎల్లాజీ జోడీ విజేతగా నిలవగా శివ–కామేష్ జోడీ రన్నర్సప్‌గా నిలిచారు. మెన్ డబుల్స్‌లో ఎం.రాజు–విస్సుతో కలిసి 35+లోనూ, సుదర్శన్‌తో కలిసి 45+లోనూ విజేతగా నిలవగా... సతీష్–రవిశంకర్ జోడి 35+,45+ రెండింటా రన్నర్సప్‌గా నిలిచింది. ప్రామిసింగ్ ప్లేయర్లుగా కార్తీక్, భావన, ఎమర్జింగ్ ప్లేయర్లుగా అనంత్, సంప్రీత్ నిలిచారు. పోటీల్లో విజేతలకు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ట్రోఫీలందించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎంలు మంజుశ్రీ ప్రసాద్, మనోజ్‌కుమార్, ఈ–కోర్సా వాల్తేర్ క్రీడాధికారి ప్రవీణ్‌భాటి, సహాయ క్రీడాధికారి బి.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నత ప్రమాణాలతో విద్యుత్ సరఫరా

సీతమ్మధార: ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. 11 జిల్లాల్లోని సుమారు 70 లక్షల వినియోగదారులకు అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 2,924 గిరిజన ఆవాసాల్లో సుమారు18,620 ఇళ్లకు ఫిబ్రవరి నాటికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు. అనంతరం 94 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, ఏవీవీ సూర్యప్రతాప్, డి.చంద్రం, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏవీఎల్ ప్రసన్నకుమార్, సీజీఎంలు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు


కలెక్టరు మల్లికార్జున నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న సుజాత, చరణ్‌కుమార్, సురేష్

సీతంపేట: గణతంత్ర దిన వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో అప్తాల్మిక్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆర్.సురేష్ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ రవిశంకర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారు. 2010 నుంచి జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, అందించిన సేవలకు గుర్తింపుగా మెరిట్ అవార్డుకు ఎంపికైనట్టు తెలిపారు. నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి, వైద్య సిబ్బంది అభినందించారు.

- ఉత్తమ సేవలు అందించిన సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ ఆనంద్‌కుమార్ కలెక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.
- సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌కు చెందిన రాజ రమణ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి జి.చరణ్ కుమార్ జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. వృద్ధాశ్రమాలకు, అనాథ శరణాలయాలకు, దివ్యాంగులకు ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఉత్తమ ఉద్యోగిగా శిశుగృహ మేనేజర్ సుజాత

మద్రిపాలెం: మద్రిపాలెం మాతా శిశుగృహ సంక్షేమ శాఖలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుజాత ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

వాల్తేర్ డివిజన్ దూకుడు


గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ పరిధి రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్పీఎఫ్, సివిల్ డిఫెన్స్ సభ్యులు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. వాల్తేర్ డివిజన్ ఉద్యోగులు, సిబ్బంది అంకితభావం, నిరంతర కృషి, సానుకూల ధోరణుల వల్ల దేశంలో ఇతర డివిజన్ల కంటే అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లు చెప్పారు. ఏప్రిల్–డిసెంబరు 23 నాటికి సరకు రవాణాలో వాల్తేర్ డివిజన్ టాప్–5లో నిలిచిందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏడీఆర్‌ఎంలు మనోజ్‌కుమార్ సాహూ(ఆపరేషన్స్), సుధీర్‌కుమార్ గుప్తా(ఇన్‌ఫ్రా) తదితరులు పాల్గొన్నారు.

'సిద్ధం' సభ పోస్టర్ ఆవిష్కరణ

మద్రిపాలెం: భీమిలి నియోజకవర్గం సంగివలసలో శనివారం జరగనున్న వైఎస్సార్ సీపీ ఎన్నికల శంఖారావం'సిద్ధం'సభకు సంబంధించిన పోస్టర్‌ను పార్టీ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ మేరకు సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, కిరణ్‌రాజు, అంబటి శైలేష్, అమర్‌రెడ్డి, ఎం.సునీల్, కె.చిన్న, మల్లిక్, సాగర్, సన్నీ, గణేష్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కేకే రాజు, తదితరులు

ఘనంగా రుక్మిణిదేవి స్మారక సత్కారాలు

సీతమ్మధార : స్థానిక ఏపీఎస్ఈబీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో శుక్రవారం రుక్మిణిదేవి స్మారక సత్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.సింహాద్రిరాజు, స్వాతి దంపతులను సంఘం సేవకులు సి.సుజని, పాలూరి శేషుమాంబ, కె.సావిత్రి సత్కరించారు. రుక్మిణీ దేవి మెమోరియల్ అసోసియేషన్ నిర్వాహకులు జి.ఎస్.ఆర్.ప్రసాద్, జి.మంజులరాణి మాట్లాడుతూ ప్రతి ఏడాది మహిళలకు రంగవల్లుల పోటీలతో పాటు వివిధ రంగాల్లో సేవలందించిన వారిని గుర్తించి రుక్మిణీదేవి స్మారక సత్కారాలు చేస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి హేమ, రెండో బహుమతి ప్రవల్లిక, మూడో బహుమతి కోమలకు అందజేశారు.


ఈపీడీసీఎల్ సీజీఎం సింహాద్రిరాజు దంపతులను సత్కరిస్తున్న ఏపీఎస్ఈబీ కాలనీ అసోసియేషన్ సభ్యులు

రూ. 2.15 కోట్లతో అభివృద్ధి పనులు

సీతంపేట: జీవీఎంసీ 44వ వార్డు ముస్లింతాటిచెట్లపాలెంలో రూ. 2.15 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. దీనికి సంబంధించి వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, ఫ్లోర్ లీడర్, వార్డు కార్పొరేటర్ బానాల శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అక్కడ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, ఏతఈ రవణమ్మ, వార్డు నాయకులు హబీబ్, గోపి, సీతారాములు, హీరా, కాయల రామారావు, తిరుపతి, ముస్తఫా, శ్రీను, వెంకట ప్రసాద్, స్థానిక అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, ఫ్లోర్ లీడర్ బానాల

80 మెట్రిక్ టన్నుల సరకు రవాణా లక్ష్యం

సీతంపేట: విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 80 మెట్రిక్ టన్నుల సరకు రవాణాకు చేరుకుంటున్నట్లు చెప్పారు. 2027 నాటికి 100 మెట్రిక్ టన్నుల సరకు రవాణా చేస్తామని తెలిపారు. పోర్టు అథారిటీ.. ఎన్‌హెచ్ఏఐ, రైల్వేస్‌తో కలిసి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తోందన్నారు. ముందుగా సీఐఎస్ఎఫ్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సీఐఎస్ఎఫ్ డాగ్‌షో, యుద్ధరీతులు ఆకట్టుకున్నాయి. ఉద్యోగులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు